కవి శేషప్ప జీవితం, సాహిత్యంపై వ్యాసరచన పోటీలు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 22 : సుప్రసిద్ధ కవి ధర్మపురి శేషప్ప జీవితం, సాహిత్యం అనే అంశాలపై తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాసం నిడివి 10 పుటలకు మించరాదని, 18 నుంచి 35 ఏండ్ల లోపు యువతీ యువకులు పోటీలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. సొంత రచన అని తెలియజేస్తూ స్వీయ ధ్రువీకరణ ఉండాలని, వయసు రుజువుగా పదో తరగతి ధ్రువీకరణ పత్రం జతచేయాలని సూచించారు. ఫిబ్రవరి 15 లోగా తెలంగాణ సారస్వత పరిషత్, తిలక్‌రోడ్డు, ఆబిడ్స్, హైదరాబాద్-1 చిరునామాకు పంపించాలని కోరారు. ప్రథమ బహుమతిగా రూ. 4వేలు, ద్వితీయ బహుమతికి రూ. 3, తృతీయ బహుమతిగా రూ. 2 వేల నగదును అందజేస్తామని, తరువాత శ్రేణిలో ప్రశంసాపత్రాలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

డాక్టర్ దివ్య సల్లాసింగ్‌కు సిటిజన్ కౌన్సిల్ పురస్కారం



తెలుగుయూనివర్సిటీ, జనవరి 22. ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు, కథక్ నృత్య కళాకారిణి డాక్టర్ దివ్య సల్లాసింగ్‌ను 2025కుగాను జాతీయ యువజన అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద 162 జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకుని నాంపల్లి పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో గురువారం జరగనున్న కార్యక్రమంలో దివ్యసింగ్‌కు ఈ అవార్డును ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు. పేద, మధ్య తరగతి పిల్లలకు పాతబస్తీలో మెరుగైన వైద్య సేవలందిస్తున్న దివ్య గత 15 సంవత్సరాలుగా కథక్‌లో ఎంతో మంది ఔత్సాహిక కళాకారులను తీర్చిదిద్దుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ,జనవరి 22: పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బాగ్‌అంబర్‌పేటలోని బతుకమ్మకుంటకు చెందిన మండ్ల రమేశ్ కుమారుడు నరేశ్(16) అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్సపొందాడు. అతడికి ఎమ్మెల్యే చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.36 వేలు మంజూరయ్యాయి. బుధవారం ఆ చెక్కును ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ లబ్ధిదారుడికి అందజేసి మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ కేవలం తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రగామిగా నిలిపారని అన్నారు. ప్రజలంతా బీఆర్‌ఎస్ పార్టీకి అండగా ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టి ఏడాది గడిచినా ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించడానికి ప్రజలు సంసిద్ధులై ఉన్నారని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణను అభివృద్ధి చేయడంతో కేసీఆర్ పాలనపై యావత్ ప్రజానీకం నీరాజనం పలుకుతున్నారని పేర్కొన్నారు. ఎం.రమేశ్ పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

అంబర్‌పేట : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెప్పారు. నల్లకుంట డివిజన్‌లోని నరేంద్ర పార్క్‌లో హార్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం చేతిపంపు ఏర్పాటు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న వేసవిలో ప్రజలకు నీటి ఇబ్బందు తలెత్తకుండా నియోజకవర్గంలోని పలు డివిజన్లలో లోప్రెషర్ ప్రాంతాలను గుర్తించి చేతి పంపులను ఏర్పాటు చేస్తామన్నారు. వేసవిలో ప్రజలకు నీటి ఇబ్బందుల రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అమృత, పలువురు అధికారులు పాల్గొన్నారు.



నరేశ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, తదితరులు

చేతిపంపు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ అమృత

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, కురుమ సంఘం ప్రతినిధులు

అబిడ్స్, జనవరి 22 : ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం మెదక్ జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గ కురుమ సంఘం నూతన క్యాలెండర్-2025ను ఎమ్మెల్సీ, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు యెగ్గె మల్లేశం ఆవిష్కరించారు. సంఘం ప్రతినిధులు మీనాక్షి సాయిల్, ముమన్న, ప్రభాకర్, పండరి, నర్సింహులు, జైపాల్, అంజన్న, మల్గొండ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో లంగర్‌హౌస్ బాలుడి ప్రతిభ

మెహిదీపట్నం జనవరి 22 : జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో లంగర్‌హౌస్ బండ్లగూడకు చెందిన బి.అన్షుమన్ అండర్-10లో కుమితి విభాగంలో బంగారు పతకం, కటాస్ విభాగంలో వెండి పతకం సాధించాడు. బాలుడిని గ్రాండ్ మాస్టర్ దయానంద్, మాస్టర్ సుధాకర్ అభినందించారు. భవిష్య త్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

బీసీల రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలి

మాట్లాడుతున్న జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి తదితరులు

కాచిగూడ,జనవరి 22: కేంద్ర ప్రభుత్వం జనాభా ధామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలో బీసీ సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో కుమారస్వామి మాట్లాడారు. దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించినప్పుడే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. బీసీల ఆకాంక్షలను నెరవేర్చడంలో మోదీ ప్రభుత్వం వైఫల్యమైందన్నారు. కులగణనపై బీజేపీ మంత్రులు, ఎంపీలకు దమ్ము, ధైర్యం ఉంటే ప్రధానిపై ఒత్తిడి తేవాలని, తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ దళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డప్పులు, చెప్పులు కాదు.. రాజ్యాంగం పట్టండి..

● ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

రవీంద్రభారతి,జనవరి 22 : మాదిగలు డప్పులు..చెప్పులు కొట్టె కార్యక్రమాలను బంద్ చేసి భారత రాజ్యాంగం పట్టుకోవాలని, దాని ద్వారానే మన హక్కులు లభిస్తాయని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి మాదిగ అన్నారు. ఓయూలో ఫిబ్రవరి 2న జరిగే మాదిగ విద్యార్థి యువగర్జన బహిరంగ సభ పోస్టర్‌ను మంగళవారం బషీర్‌బాగ్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద తెలంగాణ దళితదండు వర్కింగ్ ప్రెసిడెంట్ మొగులయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మాలల వైపు వివేక్, మాదిగల వైపు మందకృష్ణమాదిగ రెచ్చగొట్టుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. వారి మాటలను నమ్మకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయాలని, ఫిబ్రవరి 2న జరిగే మాదిగ యువ జన గర్జన సభకు మాదిగ విద్యార్థులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను ఉద్యమకారులుగా గుర్తించి 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సోమచంద్రశేఖర్, బొమ్మల స్టాలిన్, జోగారావు, సురేశ్, శివ, కోటి, నరేశ్, జోగు గణేశ్, శంకుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ విద్యార్థి యువగర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పిడమర్తి రవి, మాదిగ విద్యార్థులు

అందరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలి

కవాడిగూడ, జనవరి 22: అందరూ సేవాభావాన్ని అలవాటు చేసుకొని పేదవారికి తోచిన విధంగా సహాయం అందించాలని బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. ముషీరాబాద్ బ్రహ్మంగారి ఆలయ వీధిలో బీఆర్‌ఎస్ నాయకుడు కృపావరం ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ ఫీస్ట్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్నవారిని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆలిండియా ప్రేయర్ పవర్ చర్చస్ డైరెక్టర్ శ్యామ్‌అబ్రహం, పాస్టర్ ప్రవీణ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, దీన్‌దయాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో శిక్షణ

కాచిగూడ,జనవరి 22: కేంద్ర ప్రభుత్వం అమోదించిన నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ శిక్షణ, సైబర్ సెక్యూరిటీ, బిగ్‌డేటా కోర్సులకు తెలంగాణ వ్యాప్తంగా ఆన్‌లైన్ శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ అడపా వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం కాచిగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమోదించిన 100కు పైగా అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సైబర్ సెక్యూరిటీ,ఎథికల్ హ్యాకింగ్ కోర్సులు, ఆర్కిటెక్ట్, సెక్యూరిటీ విభాగం, డేటాసైన్స్, బిగ్‌డేటా, క్లౌడ్ కంప్యూటర్, జావా, ఒరాకిల్ కోర్సుల్లో ఆన్‌లైన్‌లో 2-6 నెలల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, డిప్లొమా, పీజీ, ఇంజినీరింగ్ చదివిన యువతీయువకులు ఈనెల 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9505800050 ఫోన్‌నంబర్, www.nationalskillacademy.inవెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

గ్రంథాలయ సందర్శన.. సమస్యల పరిశీలన

అంబర్‌పేట, జనవరి 22 : న్యూ నల్లకుంట గ్రంథాలయాన్ని నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, సెక్రటరీ పి.పద్మజ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలను పాఠకులను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో ఉగెన్ కర్చీలు ఏర్పాటు చేయాలని, గ్రంథాలయ సమయాన్ని పెంచాలని, వైఫై సౌకర్యాన్ని కల్పించాలని, మరో అంతస్తు నిర్మించాలని పలువురు వారిని కోరారు. అందుకు చైర్మన్, సెక్రటరీ సానుకూలంగా స్పందించారు.

న్యూ నల్లకుంట గ్రంథాలయంలో పాఠకులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నగర గ్రంథాలయ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి,సెక్రటరీ పద్మజ

రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన

మెహిదీపట్నం జనవరి 22 : రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు మెహిదీపట్నం పశ్చిమ మండలం ఆర్టీవో అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం లంగర్‌హౌస్‌లోని త్రివేణి టెక్నో స్కూల్‌లో రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంవీఐ వెంకటసురేశ్, ఎఎంవీఐలు అఖిల, కోటిరెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

హైమద్‌నగర్‌లో ప్రజలతో మాట్లాడుతున్న అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్

గోల్నాక, జనవరి 22 : అంబర్‌పేట డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. బుధవారం డివిజన్‌లోని హైమద్ నగర్‌లో కార్పొరేటర్ పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్పొరేటర్ వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

డివిజన్ అభివృద్ధికి చర్యలు : కార్పొరేటర్

కాచిగూడ, జనవరి 22: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్ అన్నారు. రానున్న ఎండకాలన్ని దృష్టిలో ఉంచుకుని చెప్పల్‌బజార్‌లో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో విద్యుత్ సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డివిజన్ అభివృద్ధికి యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, భీమ్‌రాజ్, కిశోర్, సూరి, సంతోశ్, రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయిస్తున్న కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్, స్థానికులు

శ్మశానవాటికలో మరిన్ని అభివృద్ధి పనులు



సమావేశంలో పాల్గొన్న ట్రస్ట్‌బోర్డు అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్, ట్రస్ట్ సభ్యులు

కాచిగూడ, జనవరి 22: హర్రాస్‌పెంటలోని శ్మశానవాటికలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు అంబర్‌పేట హిందూ శ్మశానవాటిక ట్రస్ట్‌బోర్డు అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ తెలిపారు. బుధవారం శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్‌ఎంసీ అధికారులు సహకారం అందిస్తే శ్మశానవాటికను మరింతగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. సిబ్బంది అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దహన సంస్కారాల కార్యక్రమాలను నిర్వహించడానికి నూతన హాల్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కుశాల్, రాజ్‌కుమార్‌విగ్, సాయిగిరిధర్, నందకిశోర్‌యాదవ్, విజయ్‌కుమార్, భీమాగౌని కృష్ణాగౌడ్, రతన్ విద్యాసాగర్, డాక్టర్ కొండ శ్రీనివాస్‌రావు, దల్వీర్‌సింగ్, సత్యనారాయణ, నర్సింహులు, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులపై కేసు

కాచిగూడ,జనవరి 22: మద్యం సేవించి వాహనాలు నడిపిన మందు బాబులపై కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి బర్కత్‌పుర ఏరియాలో ట్రాఫిక్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 10 మంది ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. వాహనదారులు కుటుంబసభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని, తాగుడుకు బానిసై విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని సూచించారు.

రైలు ఢీకొని వృద్ధుడు మృతి

కాచిగూడ,జనవరి 22: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వృద్ధుడు మృతిచెందాడు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు(65) బుధవారం ఉప్పుగూడ-ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడు గోధుమ రంగు చొక్కా, నల్ల ప్యాంట్ ధరించి. 5.3 అడుగుల ఎత్తు ఉన్నట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ కోసం 9948695948 నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

ఎల్ఐసీలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

కవాడిగూడ, జనవరి 22: బీమా రంగంలో దేశంలోనే అతిపెద్ద సంస్థ ఎల్ఐసీలో క్లాస్-3, 4 ఉద్యోగ నియామకాలు తక్షణమే చేపట్టాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారం కవాడిగూడలోని సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామసమయంలో నిరసన చేపట్టారు. అసోసియేషన్‌కు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.గుణశేఖర్ మాట్లాడుతూ.. కొన్ని దశాబ్దాలుగా సంస్థలో నియామకాలు లేవని పేర్కొన్నారు. ఎందరో ఉద్యోగులు రిటైర్ అవుతున్నా నియామకాలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. నిరసనలో ఐసీఈయూ నాయకులు, కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమాజాన్ని చైతన్యపరిచే రచనలు చేయాలి

● భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ

● తెలుగు వర్సిటీలో నాటకం రాయడంపై ఉచిత శిక్షణ

తెలుగు యూనివర్సిటీ, జనవరి 22: జనరంజకగా ఉంటూ సమాజాన్ని చైతన్యపరిచే రచనలు మరిన్ని రావాలని భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ ఆకాంక్షించారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ సహకారంతో రసరంజని, సరసిజ(థియేటర్ ఫర్ వుమెన్) సంయుక్తాధ్వర్యంలో నాటకం రాయడం ఎలా? అనే అంశంపై తెలుగు వర్సిటీ సమావేశమందిరంలో మూడు రోజులపాటు జరగనున్న కథా రచయిత్రుల ఉచిత శిక్షణ శిబిరం బుధవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన మామిడి హరిక్రిష్ణ మాట్లాడుతూ.. నాటకం వాస్తవికతకు దగ్గరగా, సామాజిక ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేస్తూ సాగాలన్నారు. నాటకం అన్నివర్గాల ప్రజలను, ప్రాంతాల వారిని అలరించే ప్రక్రియ అని అభివర్ణించారు. పలువురి రచనాశైలిని ఆయన ఈ సందర్భంగా వివరించారు.కొత్త ఆలోచనలతో సృజనాత్మక రచనలు సాగించడంపైనే రచయితలు ఆలోచన సాగించాలని సూచించారు. కథ, నవల, విమర్శ, కవిత్వం వంటి సాహిత్య ప్రక్రియలు నాటకానికి విలువ ఇసున్నాయన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు డాక్టర్ డీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ.. మహిళలు నాటకరచనలో ముందుకు రావాలని ఆకాంక్షించారు. సరసిజ అధ్యక్షురాలు అత్తలూరి నిర్వహణలో సాగిన ఈ శిబిరంలో నాటక రచయితలు డాక్టర్ బి.విజయభాస్కర్, రసరంజని సభ్యులు రామకోటేశ్వరరావు, మురళి, మోహన్‌తో పాటు మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఆసక్తితో పాల్గొన్నారు.

శిక్షణా శిబిరంలో ప్రసంగిస్తున్న మామాడి హరిక్రిష్ణ, పాల్గొన్న రచయితలు

కొనసాగుతున్న కుస్తీ పోటీలు

కార్వాన్: తాళ్లగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో నిర్వ హిస్తున్న మడేలా రాజస్వామి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ కుస్తీ పోటీలు బుధవారం కొనసాగాయి. రెండో రోజు ముఖ్య అతిథిగా యువ నాయకులు దేవర వంశీ తదతరులు హాజరయ్యారు.

మెహిదీపట్నంలో ట్రాఫిక్‌జామ్‌తో వాహనదారుల ఇక్కట్లు

మెహిదీపట్నం, జనవరి 22 : మెహిదీపట్నం-రేతిబౌలి ప్రధాన రోడ్డుపై తరచూ ట్రాఫిక్‌జామ్‌లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు రేతిబౌలి చౌరస్తా సమీపం లో తవ్వకాలు జరిపి వదిలివేశారు. దాంతో ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం రేతిబౌలి చౌరస్తా నుంచి మెహిదీపట్నం వైపు వచ్చి పోయే వాహనాలతో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గుంతలను పూడ్చి ట్రాఫిక్‌జామ్‌ను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు వాహనాల వేలం

బాలానగర్, జనవరి 22 : బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 40 వాహనాలను (ద్విచక్ర వాహనాలు, కార్లు) ఈ నెల 23న ఉదయం 11 గంటలకు బాలానగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం వేయనున్నట్లు బాలానగర్ ఎక్సైజ్ సీఐ వేణుకుమార్ తెలిపారు. ఆసక్తి గలవారు రూ. 2 వేల డీడీతోపాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకువచ్చి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. సమాచారం కోసం 8712658739, 9492460840, 9966636967 నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

అమీర్‌పేట్, జనవరి 22: తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ఉద్యోగుల సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం సనత్‌నగర్‌లోని సంస్థ కేంద్ర కార్యాలయ ఆవరణలో కార్యదర్శి జి.రవి, ప్రతినిధులు ఆవిష్కరించారు.

నేడు కరెంట్ సరఫరా ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం జనవరి 22 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలో పలు ఫీడర్ల పరిధిలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు..

ఎస్‌ఎ కాలనీ, ఫ్రైడ్ అండ్ సాండ్స్ కాలనీ,నదీం కాలనీ,ఝాన్సీ నగర్,సమతా కాలనీ,జమాలికుంట, అరుణ కాలనీ, నదీం కాలనీ, కులీకుతుబ్‌షా నగర్,గ్రామర్ కాలనీ, సనా హోటల్, అరవింద్‌నగర్, సమతా కాలనీ, అజీజ్‌బాగ్,రాహుల్ కాలనీ,రెయిన్‌బో అపార్టుమెంట్, కోహెసర్ కాలనీ,మిని బృందావన్ కాలనీ, విరాట్‌నగర్,హకీంపేట్ కుంట, హకీంషా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు...

హకీంపేట్ కుంట, బృందావన్ కాలనీ, చోటా జానకీనగర్, బడా జానకీనగర్,డీలక్స్ కాలనీ, పారమౌంట్ కాలనీ గేట్ నంబర్ 1, కాలాబంగ్లా, హరీంపేట్ పటేల్ గల్లీ, సనాహోటల్, గౌసియా రవూఫ్ మసీద్‌లైన్, ఎన్ఎస్ఎఫ్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

పేదల జోలికి వస్తే ఊరుకోం.. : ఎమ్మెల్యే

పోలీసులతో వాగ్వాదం చేస్తున్న నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్

మెహిదీపట్నం జనవరి 22 : నాంపల్లి నియోజకవర్గం రెడ్‌హిల్స్ డివిజన్ ఏసీగార్డ్స్, చింతల్‌బస్తీల్లో బుధవారం జీహెచ్‌ఎంసీ సర్కిల్ -12 అధికారులు పుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు చేపట్టారు. ఈ సమాచారం అందుకున్న నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్‌మాజీద్ హుస్సేన్ హుటాహుటిన అక్కడికి చేరుకుని పుట్‌పాత్ తొలగింపుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దిసేపు పుట్‌పాత్ వ్యాపారులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదని,ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా దుకాణాలను తొలగించడం దారుణం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

టెన్త్ విద్యార్థులకు మోడల్ పేపర్లు అందజేత



మెహిదీపట్నం జనవరి 22 : పదో తరగతి చదువుతున్న మైనార్టీ పేద విద్యార్థులకు ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో మోడల్ పేపర్లను ఉచితంగా బుధవారం సంగారెడ్డి పట్టణంలో అందజేశారు. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

వెంకటాద్రి రైల్లో చోరీ

కాచిగూడ,జనవరి 22: వెంకటాద్రి రైల్లో ప్రయాణికుడి ల్యాప్‌ట్యాప్‌ను దొంగలు అపహరించారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బెంగళూర్‌కు చెందిన బద్రీనాథ్ కుమారుడు బి.విజేత్(30) సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. వెంకటాద్రి రైల్లో కాచిగూడ రైల్వే స్టేషన్‌కు వచ్చారు. బ్యాగు చూడగా అందులో ఖరీదైన ల్యాప్‌ట్యాప్, రూ. 14 వందల నగదు కన్పించలేదు. బుధవారం బాధితుడు పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.